


Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక




ఆదివారం 11-01-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 216 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## తిరుమల ఘాట్ రోడ్డులో ఏనుగులు అప్రమత్తమై అడవుల్లోకి తరిమిన అధికారులు




## బాలుడి ప్రాణం తీసిన గాలిపటం సరదా





## 14ఏళ్ల అమ్మాయిపై అత్యాచారం.. క్లారిటీ ఇచ్చిన నా అన్వేషణ




## హుస్నాబాద్‌ను కరీంనగర్‌లో కలపడం తథ్యం : మంత్రి పొన్నం




## ఘోర రోడ్డు ప్రమాదం: బస్సు-కారు ఢీకొని నలుగురు మృతి




## బంగ్లాదేశ్‌లో మళ్లీ కలకలం.. మరో హిందువుపై దాడి.. చికిత్స పొందుతూ మృతి




## జార్ఖండ్ కార్మికులు నైజర్‌లో కిడ్నాప్.. 8 నెలల తర్వాత భారత్‌కు




# వైద్య రంగానికి ప్రభుత్వ ప్రాధాన్యం : నిమ్మల రామానాయుడు




రాష్ట్రంలో వైద్య రంగానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని పాలకొల్లు నియోజకవర్గంలో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా పాలకొల్లు ప్రభుత్వాసుపత్రిలోని ఆయుర్వేద ఆసుపత్రి అదనపు భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఆసుపత్రి ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులతో కలిసి సమీక్షించారు. అనంతరం జిన్నూరులో ఆయుర్వేద ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సంపూర్ణ వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.వైద్య రంగానికి ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలను గణనీయంగా మెరుగుపరిచామన్నారు. ఆయుర్వేద, అల్లోపతి వైద్య సేవలు రెండింటికీ సమాన ప్రాముఖ్యం కల్పిస్తున్నామని స్పష్టం చేశారు.

# ఎలాన్ మస్క్ కు షాక్.. గ్రోక్ ఏఐ బ్యాన్




ఎలాన్ మస్క్ కు చెందిన ఏఐ చాట్ బాట్ గ్రోక్?లో అశ్లీల, అసభ్యకర ఇమేజులు క్రియేట్ అవుతున్నాయంటూ ఇటీవల పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం అవుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గ్రోక్ చాట్ బాట్?కు ఇండోనేషియా బిగ్ షాక్ ఇచ్చింది. గ్రోక్ చాట్ బాట్ ను ఆ దేశం తాత్కాలికంగా నిషేధం విధించింది. ఎక్స్ అనుసంధానంగా ఉన్న గ్రోక్ సాయంతో ఇటీవల కొందరు అసభ్యకర చిత్రాలు సృష్టిచారు.ముఖ్యంగా డీప్ ఫేక్ ద్వారా మహిళల ఫొటోలను ఇబ్బందికరంగా మార్ఫింగ్ చేసి పోస్ట్ చేయడం వివాదాస్పదమైంది. దీనిపై ప్రపంచవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో గ్రోక్ చాట్ బాట్ వినియోగాన్ని తమ దేశంలో టెంపరరీగా నిషేధిస్తున్నట్లు ఇండోనేషియా ప్రకటించింది.

తొలి దేశంగా ఇండోనేషియా:

గ్రోక్ ఇమేజ్ క్రియేషన్ విషయంలో ప్రపంచ వ్యాప్తంగా విమర్శలు వచ్చాయి. దీంతో పలు దేశాలు గ్రోక్ ను బ్యాన్ చేయాలని పలు దేశాలు పరిశీలిస్తున్నాయి. ఈ క్రమంలోఈ గ్రోక్ చాట్‌బాట్‌కు యాక్సెస్‌ను బ్లాక్ చేసిన మొదటి దేశంగా ఇండోనేషియా అవతరించింది.

# ఇంత విషమిచ్చి చంపేయండి..


## మహిళా ఐఏఎస్ పట్ల దుష్ప్రచారంపై మంత్రి కోమటిరెడ్డి




మంత్రులు, మహిళా ఐఏఎస్ ఆఫీసర్ల మీద వస్తున్న ఆరోపణలను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఖండించారు. నాపై ఏమైనా రాయాలనుకుంటే రాయండి తట్టుకుంటా. కానీ మహిళా అధికారులపై ఇష్టమొచ్చినట్లు వార్తలు రాయొద్దని మీడియాను కోరారు. ప్రతీ ఒక్కరికీ కుటుంబం ఉంటుంది. అడ్డగోలు రాతలు మంచివి కాదన్నారు. హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడిన ఆయన.. ఓ మహిళా ఐఏఎస్ పై దుష్ప్రచారం చేయడం దురదృష్టకరం అని పేర్కొన్నారు. మీడియాలో మీరంతా నా పాత మిత్రులే. నా గురించి మీ అందరికీ తెలుసు. అయినా నన్ను ఇలా మానసికంగా హింసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నా కొడుకు చనిపోయినప్పుడే నేను సగం చనిపోయాను. అప్పుడే రాజకీయాలు వదిలేస్తే బాగుండేది. కానీ ఆ తర్వాత నా కొడుకు పేరుతో ఫౌండేషన్ ఏర్పాటు చేసి పేదలకు సహాయం చేస్తున్నాను.

ఇంత విషమివ్వండి: అయినా నన్ను మానసికంగా ఇబ్బంది పెట్టి, నా ఇంట్లో ఇబ్బందులు పెట్టి, మహిళా ఆఫీసర్లను ఇబ్బంది పెట్టి మీరు ఏం సాధిద్దామని అనుకుంటున్నారని మంత్రి మీడియాను ఉద్దేశించి ప్రశ్నించారు. మీ రేటింగ్‌లు, వ్యూస్ కోసం అవాస్తవాలు రాయడం సరికాదు

## వంట చేస్తుండగా స్టవ్ మంటలు.. రూ.8 లక్షల ఆస్తి నష్టం




ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీలో పండుగ వేళ ఓ ఇంట్లో అపశృతి చోటు చేసుకుంది. శ్రీనగర్ కాలనీలో నివాసం ఉంటున్న కావేట్టి వెంకటేష్, లక్ష్మ దంపతుల ఇంట్లో శనివారం ఉదయం ప్రమాదం సంభవించింది. శనివారం ఉదయం 10.15 గంటల ప్రాంతంలో ఇంట్లో వంట చేస్తున్న సమయంలో స్టవ్ ఒక్కసారిగా మంటలు అంటుకొని ఇంటినిండా వ్యాపించాయి. దీంతో పై అంతస్తులో ఉన్న ఇల్లు పూర్తిగా దగ్ధమైంది.


# రేవంత్ రెడ్డి వర్సెస్ కేసీఆర్

# రాజ్యసభ సీట్లు దక్కేదెవరికి?

- రాజ్యసభ ఎన్నికల వేడి: తెలంగాణలో రాజకీయ ఉత్కంఠ
- ఏప్రిల్‌లో ఖాళీ కానున్న రెండు రాజ్యసభ స్థానాలు
- సంఖ్యాబలం ఎవరిది? నెంబర్ గేమ్‌లో ఎవరు ముందున్నారు
- కాంగ్రెస్‌కు ఈజీ సీట్.. రెండో సీటుపై ఉత్కంఠ
- బీఆర్ఎస్‌కు గండం? కీలక ఎమ్మెల్యేలే టెన్షన్
- రేవంత్ వ్యూహం వర్సెస్ కేసీఆర్ ప్రతివ్యూహం
- కాంగ్రెస్‌లో రాజ్యసభ ఆశావహుల హడావుడి
- రాజ్యసభ టికెట్లు దక్కించుకునే అదృష్టవంతులెవరు?

మిగతా 2 లో

తెలంగాణ రాజకీయాలు క్రమంగా కీలక దశకు చేరుకుంటున్నాయి. అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావడంతో ఇక పరిపాలన, పార్టీ బలోపేతంపై అధికార కాంగ్రెస్ దృష్టి సారించింది. ఈ క్రమంలో ప్రత్యర్థులను ఇరుకున పెట్టేందుకు అందివచ్చే ఏ అవకాశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వదులుకోవడం లేదు. దీంతో ప్రభుత్వం, ప్రతిపక్షల మధ్య రాజకీయం రంజుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో త్వరలోనే రాష్ట్రంలో రెండు రాజ్యసభ స్థానాలు ఖాళీ కాబోతుండటం రాజకీయంగా ఆసక్తిని రేపుతోంది. కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు అభిషేక్ మను సింఘ్వీ, బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేశ్ రెడ్డిలు ఏప్రిల్‌లో 9వ తేదీన రిటైర్ కానున్నారు. దీంతో ఈ స్థానాల భర్తీకి మార్చి తొలివారంలో షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది.



## ఒడిశాలో ఘోర ప్రమాదం.. కుప్పకూలిన చార్టర్డ్ ఫ్లైట్





చార్టర్డ్ విమానం కుప్పకూలిన ఘటన శనివారం ఒడిశాలోని రూర్కెలా ఎయిర్‌స్ట్రిప్ వద్ద మధ్యాహ్నం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఇండియా వన్ ఎయిర్ సంస్థకు చెందిన 9 సీటర్ చార్టర్డ్ విమానం రూర్కెలా ఎయిర్‌స్ట్రిప్ నుంచి భువనేశ్వర్‌కు బయలుదేరింది. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే సుమారు 10 కిలోమీటర్ల దూరంలో విమానంలో తీవ్ర సాంకేతిక లోపం తలెత్తింది.

## సినిమా టికెట్ రేట్ల పెంపుతో నాకు సంబంధం లేదు: మంత్రి కొమటిరెడ్డి




ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సినిమా టికెట్ రేట్ల పెంపు పై హట్ టాపిక్ గా చర్చ జరుగుతోంది. మొన్నటి వరకు టికెట్ల రేట్ల పెరుగుదల ఉండదని చెప్పిన ప్రభుత్వం తాజాగా ప్రభాస్, చిరంజీవి ల సినిమాల టికెట్ల రేట్లను పెంచుకునేందుకు అనుమతి ఇచ్చింది. ఈ వ్యవహారంపై సినిమాటోగ్రఫి మంత్రి కొమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పందిస్తూ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు.

# ఒడిశాలో ఘోర ప్రమాదం.. కుప్పకూలిన చార్టర్డ్ ఫ్లైట్


MANUAL PASSENGER MANIFEST
IndiaOne Air
A/C REGN.: VT-KSS
FLT NO.: 17-102 DATE: 10-01-2026 STD/RSTD: 10:50
FROM: BBI TO: RRK GATE: 01 STAFF: PAPU SETHI
CREW DETAILS:

| SL.NO. | CREW NAME | DESIGNATION | REMARKS |
| --- | --- | --- | --- |
| 01 | CAPT. NAVEEN KADANGA | PIC | P1 |
| 02 | CAPT. TARUN SHRIVASTAVA | FO | P2 |

PASSENGER DETAILS:

| SL | PASSENGER NAME | PNR | GEN M/F |
| --- | --- | --- | --- |
| 01 | MR SUSANTA KUMAR BISWAL | 862NN3 | M |
| 02 | MRS ANITA SAHOO | 862NN3 | F |
| 03 | MR SUNIL AGARWAL | ASBYRG | M |
| 04 | MRS SABITA AGARWAL | ASBYRG | F |

STAFF NAME: PAPU SETHI
DESIGNATION: CSE
ADT 04 CHD 00 INF 00 TOTAL 04+00
*Total weight includes of Baggage and Comat.
SIGNATURE & STAMP

చార్టర్డ్ విమానం కుప్పకూలిన ఘటన శనివారం ఒడిశాలోని రూర్కెలా ఎయిర్‌స్ట్రిప్ వద్ద మధ్యాహ్నం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఇండియా వన్ ఎయిర్ సంస్థకు చెందిన 9 సీటర్ చార్టర్డ్ విమానం రూర్కెలా ఎయిర్‌స్ట్రిప్ నుంచి భువనేశ్వర్‌కు బయలుదేరింది. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే సుమారు 10 కిలోమీటర్ల దూరంలో విమానంలో తీవ్ర సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో గమనించిన పైలట్ వెంటనే అప్రమత్తమై, విమానాన్ని సమీపంలోని రఘునాథ్‌పాలి పరిధిలోని జల్దా ప్రాంతంలో ఉన్న ఒక ఖాళీ మైదానంలో ఎమర్జెన్సీ ల్యాండ్ చేసేందుకు ప్రయత్నించారు. విమానం రన్‌వే వరకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో చాకచక్యంగా మైదానంలో బెల్లీ ల్యాండింగ్ చేశారు. ఈ క్రమంలో విమానం వేగంగా భూమిని ఢీకొనడంతో కుప్పకూలింది. విమానంలో పైలట్, కో-పైలట్‌తో పాటు ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రాణనష్టం గురించి ఇంకా ఎలాంటి సమాచారం తెలియరాలేదు.

ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం వెంటనే రూర్కెలాలోని ఆసుపత్రికి తరలించారు. పైలట్ సమయస్ఫూర్తితో జనావాసాలపై విమానం పడకుండా చూసుకోవడం వల్ల అతిపెద్ద ప్రమాదం తప్పిందని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.

# సినిమా టికెట్ రేట్ల పెంపుతో నాకు సంబంధం లేదు: మంత్రి కోమటిరెడ్డి

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సినిమా టికెట్ రేట్ల పెంపు పై హట్ టాపిక్ గా చర్చ జరుగుతోంది. మొన్నటి వరకు టికెట్ల రేట్ల పెరుగుదల ఉండదని చెప్పిన ప్రభుత్వం తాజాగా ప్రభాస్, చిరంజీవి ల సినిమాల టికెట్ల రేట్లను పెంచుకునేందుకు అనుమతి ఇచ్చింది. ఈ వ్యవహారంపై సినిమాటోగ్రఫి మంత్రి కొమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పందిస్తూ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. సినీ పరిశ్రమ వ్యవహారాలకు, టికెట్ రేట్ల పెంపునకు తాను పూర్తిగా దూరంగా ఉంటున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

ముఖ్యంగా 'పుష్ప-2' సినిమా విడుదల సమయంలో జరిగిన తొక్కిసలాటలో ఒక మహిళ మరణించిన ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని, ఆ సినిమాకు ప్రత్యేక అనుమతులు ఇచ్చి తప్పు చేశానా అని అప్పట్లో చాలా మదనపడ్డానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ బాధతోనే బాబు వైద్య ఖర్చులు కూడా తానే భరించానని, ఆ సంఘటన తన మనసుపై చెరగని ముద్ర వేసిందని గుర్తు చేసుకున్నారు.

ఆ విషాద ఘటన తర్వాతే తాను కఠిన నిర్ణయం తీసుకున్నానని, ఇకపై టికెట్ రేట్ల పెంపు కోసం ఎవరూ తన వద్దకు రావద్దని సినీ పెద్దలకు తేల్చి చెప్పినట్లు మంత్రి స్పష్టం చేశారు. ఆ హెచ్చరిక వల్లే ప్రస్తుతం పరిశ్రమ నుంచి ఎవరూ తనను కలవడం లేదని, ఇప్పుడు సినిమాలకు పెరిగిన టికెట్ ధరలతో తనకు ఎలాంటి సంబంధం లేదని మంత్రి వెల్లడించారు. మొత్తానికి సినిమా ఇండస్ట్రీని పట్టించుకోవడం తాను ఎప్పుడో మానేశానని, ప్రస్తుత రేట్ల వ్యవహారం తన పరిధిలో లేదని కోమటిరెడ్డి కుండబద్దలు కొట్టారు.

# ఇంత విషమిచ్చి చంపేయండి.. మహిళా ఐఏఎస్ పట్ల దుష్ప్రచారంపై మంత్రి కోమటిరెడ్డి

మొదటి పేజీ తరువాయి


ఛానళ్ల మధ్య పోటీ కోసం మహిళా అధికారులను ఇబ్బంది పెట్టొద్దు. ఇది సరైనదే అనుకుంటే కంటిన్యూ చేయండి. ఇంకా సరిపోదు అనుకుంటే నాకింత విషమిచ్చి చంపేయండి అని ఆవేదన వ్యక్తం చేశారు. నేను నా ఫోన్ నంబర్ మార్చానని ఓ చానల్ లో ప్రసారం చేశారు. ఆ నంబర్ చాలా పాతది. దాదాపు 20 ఏళ్లకు పైగా ఆ నంబర్ వాడుతున్నాను. అందరి వద్ద ఆ నంబర్ ఉండటంతో అందరు దానికే ఫోన్ చేస్తున్నారు. దాంతో పీఏ వద్ద ఉంచాను. తనకు గొంతులో అనారోగ్య సమస్య ఉందని దాని కోసం అమెరికాకు వెళ్లి వైద్యం చేయించుకున్నా తగ్గడం లేదన్నారు. పుట్టుకతోనే ఉన్న ఈ సమస్యకు తక్కువ మాట్లాడటమే పరిష్కారం అని వైద్యులు సూచించారు. అందుకే తాను తక్కువ ఫోన్ మాట్లాడుతానని చెప్పాను. ఆ నంబర్ తోనే నేను ఆరుసార్లు గెలిచాను. దాన్ని ఎలా పక్కన పెడతానన్నారు. ఎంతో కష్టపడితే ఐఏఎస్?లు అవుతారు. అలాంటి వారిపై ఆఫీసర్ల మీద అభియోగాలు కరెక్ట కాదన్నారు.

సమగ్ర దర్యాప్తు చేయమని సీఎంను కోరుతున్న: కలెక్టర్ల బదిలీలు సీఎం స్థాయిలో జరుగుతుంది. నా జిల్లాలోనే కాదు చాలా జిల్లాల్లో కలెక్టర్ల బదిలీ జరిగింది. నేను మంత్రిని అయ్యాక నల్గొండ జిల్లాల్లో నలుగురు కలెక్టర్లు మారారు. మంత్రులు, ఎమ్మెల్యేలకు తెలియకుండానే ఈ ప్రక్రియ జరుగుతుందన్నారు. అధికారుల మీద అభాండాలు వేయడం మంచిది కాదన్నారు. ఈ ఆరోపణలపై ప్రభుత్వం తరపున సమగ్ర దర్యాప్తు జరపాలని సీఎంని కోరుతున్నానన్నారు.

# తిరుమల ఘాట్ రోడ్డులో ఏనుగులు అప్రమత్తమై అడవుల్లోకి తరిమిన అధికారులు

తిరుమలలో ఏనుగులు కలకం రేపాయి. తిరుపతి ఘాట్ రోడ్‌లో రోడ్డు పక్కన కూర్చొనున్నాయి. వాహనదారులు గమనించారు. భయాందోళనకు గురయ్యారు. అటవీ శాఖ సిబ్బందికి వెంటనే సమాచారం అందించారు. స్పాట్‌కు వచ్చిన అధికారులు.. భారీ శబ్దం చేస్తూ ఏనుగులను అటవీప్రాంతంలోకి తరిమివేశారు. దీంతో భక్తులు ఊపరిపీల్చుకున్నారు. తరచూ తిరుమల ఘాట్ రోడ్డుపై అటవీ జంతువులు కనిపిస్తున్నాయని, వాటి నుంచి ఎప్పుడైనా సరే ముప్పు ఉంటుంది. ఘాట్ రోడ్ వెంట భద్రత ఏర్పాటు చేయాలని కోరారు.

# ఎలాన్ మస్క్ కు షాక్.. గ్రోక్ ఏఐ బ్యాన్




ఎలాన్ మస్క్ కు చెందిన ఏఐ చాట్ బాట్ గ్రోక్?లో అశ్లీల, అసభ్యకర ఇమేజులు క్రియేట్ అవుతున్నాయంటూ ఇటీవల పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం అవుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గ్రోక్ చాట్ బాట్?కు ఇండోనేషియా బిగ్ షాక్ ఇచ్చింది. గ్రోక్ చాట్ బాట్ ను ఆ దేశం తాత్కాలికంగా నిషేధం విధించింది. ఎక్స్ అనుసంధానంగా ఉన్న గ్రోక్ సాయంతో ఇటీవల కొందరు అసభ్యకర చిత్రాలు సృష్టించారు.ముఖ్యంగా డీప్ ఫేక్ ద్వారా మహిళల ఫొటోలను ఇబ్బందికరంగా మార్ఫింగ్ చేసి పోస్ట్ చేయడం వివాదాస్పదమైంది. దీనిపై ప్రపంచవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో గ్రోక్ చాట్ బాట్ వినియోగాన్ని తమ దేశంలో టెంపరరీగా నిషేధిస్తున్నట్లు ఇండోనేషియా ప్రకటించింది.

తొలి దేశంగా ఇండోనేషియా: గ్రోక్ ఇమేజ్ క్రియేషన్ విషయంలో ప్రపంచ వ్యాప్తంగా విమర్శలు వచ్చాయి. దీంతో పలు దేశాలు గ్రోక్ ను బ్యాన్ చేయాలని పలు దేశాలు పరిశీలిస్తున్నాయి. ఈ క్రమంలోఈ గ్రోక్ చాట్‌బాట్‌కు యాక్సెస్‌ను బ్లాక్ చేసిన మొదటి దేశంగా ఇండోనేషియా అవతరించింది. అంతకు ముందు గ్రోక్ పై నిషేధం విషయంలో యూకే మంత్రి స్పందిస్తూ తమ దేశంలో డీప్ ఫేక్ ల విషయంలో ఎక్స్ నిషేధాన్ని ఎదుర్కోవాల్సి రావచ్చని యూకే మంత్రి ఒకటి కామెంట్ చేశారు.అంతలోనే ఇండోనేషియా ఏకంగా బ్యాన్ విధించింది. కాగా అశ్లీల కంటెంట్ విషయంలో ఎక్స్ కు భారత ప్రభుత్వం సైతం సీరియస్ ఆదేశాలు ఇచ్చింది. సోషల్ మీడియా వేదికలో అసభ్యకరమైన, అశ్లీల కంటెంట్ తొలగించాలని ఆదేశించింది.

కేంద్రం సైతం సీరియస్: ఎక్స్‌లో అసభ్యకర కంటెంట్‌కు సంబంధించి ఫిర్యాదులు వస్తున్నాయని, వీటిపై ఆయా సామాజిక మాధ్యమ వేదికలదే బాధ్యత అని కేంద్ర ప్రభుత్వం ఇటీవల స్పష్టం చేసింది. స్థానిక ఐటీ చట్టాలను ఉల్లంఘిస్తూ రూపొందించిన, వ్యాప్తి చేసిన కంటెంట్ మొత్తాన్ని తక్షణమే తొలగించాలని పేర్కొంటూ జనవరి 2న ఎక్స్‌కు ఆదేశాలు జారీ చేసింది.

# రేవంత్ రెడ్డి వర్సెస్ కేసీఆర్.. రాజ్యసభ సీట్లు దక్కేదెవరికి?

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం ఉన్న సంఖ్యా బలం ఆధారంగా కాంగ్రెస్ పార్టీ సొంతంగా ఒక స్థానాన్ని కైవసం చేసుకునే అకాశం ఉండగా రెండో స్థానం కోసం అధికార, ప్రతిపక్షల మధ్య నెంబర్ గేమ్ అనివార్యం కానుందనే అంచనాలు ఉన్నాయి. ఒక్క స్థానం గెలిచిందుకు 40 మంది ఎమ్మెల్యేలు అవసరం. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి 66 మంది సభ్యులు ఉండగా బీఆర్ఎస్?కు 37 మంది, బీజేపీకి 8, ఎంఐఎంకు 7, సీపీఐ కి 1 ఎమ్మెల్యే ఉన్నారు. ఈ లెక్కన కాంగ్రెస్ పార్టీ ఒక స్థానాన్ని ఈజీగా తన ఖాతాలో వేసుకోబోతోంది. దీంతో రెండో స్థానం గెలిచేందుకు నెంబర్ గేమ్ అనివార్యం కానుంది. ఇక తమ సిట్టింగ్ స్థానాన్ని బీఆర్ఎస్ దక్కించుకోవాలంటే ఆ పార్టీకి మరో ముగ్గురు ఎమ్మెల్యేలు అవసరం. ఇందులోనూ 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గతంలో సీఎం రేవంత్ రెడ్డిని కలవడంతో వారు సాంకేతికంగా బీఆర్ఎస్?లో కొనసాగుతున్నా రాజకీయంగా వారు ఎటువైపు నిలుస్తారు అనేది బీఆర్ఎస్ కు టెన్షన్ గా మారనుంది. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, గులాబీ బాస్ కేసీఆర్ మధ్య రెండో స్థానం కోసం ఎలాంటి పొలిటికల్ గేమ్ నడవనుంది అనేది ఆసక్తిగా మారింది.

ఆ అదృష్టవంతులెవరో?

రాష్ట్రంలో ఖాళీ కాబోతున్న రెండు రాజ్యసభ స్థానాలను ఎవరితో భర్తీ చేయబోతున్నారు అనేది చర్చనీయాశంగా మారింది. గెలుపు ఓటముల విషయంలో నెంబర్ గేమ్ ఎలా ఉన్నా కాంగ్రెస్ పార్టీ ఎవరికి రాజ్యసభ అవకాశం ఇవ్వనుంది అనేది ఆసక్తిగా మారింది. రెండు స్థానాల్లో బరిలోకి దింపితే ఒకటి తిరిగి అభిషేక్ మను సింఘ్వీ అవకాశం ఇచ్చి ఇంకొకటి రాష్ట్రానికి చెందిన వారిని బరిలోకి దింపనుందనే చర్చ జరుగుతోంది. అసలే రాష్ట్రంలో అధికార పార్టీ కావడంతో కాంగ్రెస్?లో రాజ్యసభ అవకాశం ఆశిస్తున్న వారి సంఖ్య పెద్దగానే ఉంది. చాలా కాలంగా పార్టీ కోసం పని చేస్తున్నా ఎలాంటి పదవులు లేవని అందువల్ల తమకు అవకాశం కల్పించాలని అధిష్టానం వద్దకు ఇప్పటి నుంచే విజ్ఞప్తులు పంపుతున్నట్లు చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో రెండు రాజ్యసభ స్థానాల కోసం చాన్స్ కొట్టేయబోతున్న ఆ అదృష్టవంతులు ఎవరో అనే టాక్ వినిపిస్తోంది.

# వంట చేస్తుండగా స్టవ్ మంటలు.. రూ.8 లక్షల ఆస్తి నష్టం

ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీలో పండుగ వేళ ఓ ఇంట్లో అపశృతి చోటు చేసుకుంది. శ్రీనగర్ కాలనీలో నివాసం ఉంటున్న కావేట్టి వెంకటేష్, లక్ష్మ దంపతుల ఇంట్లో శనివారం ఉదయం ప్రమాదం సంభవించింది. శనివారం ఉదయం 10.15 గంటల ప్రాంతంలో ఇంట్లో వంట చేస్తున్న సమయంలో స్టవ్ ఒక్కసారిగా మంటలు అంటుకొని ఇంటినిండా వ్యాపించాయి. దీంతో పై అంతస్తులో ఉన్న ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో వెంకటేష్ చెల్లెలు సరిత (30)కి కుడి చేతికి స్వల్ప గాయాలు కాగా, భాగ్య (40)కి ముఖానికి గాయాలయ్యాయి. ఇంట్లో ఉన్న టీవీ, ఫ్రిజ్, ఫ్యాన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, సోఫాలు తదితర గృహోపకరణాలు పూర్తిగా కాలిపోయాయి. ఈ ఘటనలో సుమారు రూ.8 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు వెంకటేష్, లక్ష్మ దంపతులు తెలిపారు.

వెంకటేష్, లక్ష్మ దంపతుల ఇద్దరు పిల్లలు ఈశాని (14), చైతన్య (12)లకు శనివారం మధ్యాహ్నం నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఇంట్లో వంటలు చేస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఇంట్లో ఉన్న బంధువులు భయాందోళనకు గురై బయటకు పరుగులు తీశారు. అదే సమయంలో అటుగా వెళ్తున్న హస్తినాపురం కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నార్త్ ఎక్స్టెన్షన్ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులకు, అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు. గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి స్వయంగా సహాయ, సహకారాలు అందించారు. పండుగ వేళ జరిగిన ఈ దుర్ఘటనతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఎల్బీనగర్ సీఐ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్సై జనపాల సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# బాలుడి ప్రాణం తీసిన గాలిపటం సరదా

గాలిపటం సరదా ఓ బాలుడి ప్రాణం తీసింది. ఇంటిపై గాలిపటం ఎగరేస్తూ ప్రమాదవశాత్తు కరెంట్ తీగలకు తగలడంతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. ఈ ఘటన ఏపీలోని అన్నమయ్య జిల్లా గాలివీడు మండలంలో చోటు చేసుకుంది. గోరాంచెరువు గ్రామంలోని బుచ్చే వాండ్లపల్లికి చెందిన ఆనంద శ్రీనివాస్ అనే ఏళ్ల బాలుడు సంక్రాంతి పండుగ సందర్భంగా తమ అమ్మమ్మ ఇంటికి వెళ్లాడు. అక్కడ సరదాగా గాలిపటం ఎగరేసేందుకు ఇంటిపైకి ఎక్కాడు. అయితే గాలిపటం తీగలకు తగలడంతో దానిని తీసే ప్రయత్నం చేయగా కరెంట్ షాక్ కొట్టింది.

దీంతో బాలుడు అక్కడికక్కడే మరణించాడు. బాలుడి మరణంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. పండగపూట ఎంతో సంతోషంగా గడపాల్సిన కుటుంబం రోదనలతో నిండిపోయింది. ఇదిలా ఉంటే గాలిపటాలు ఎగరేస్తూ చాలా మంది ప్రమాదాల బారినపడుతున్నారు. పిట్టగోడలపై గాలిపటాలు ఎగరేస్తూ కొందరు ప్రాణాలు పోగొట్టుకుంటుంటే మరికొందరు చైనా మాంజాలు వాడి ప్రమాదాల బారిన పడుతున్నారు. మరికొంతమంది విద్యుత్ షాక్ ల బారినపడుతూ మరణిస్తున్నారు.

# వైద్య రంగానికి ప్రభుత్వ ప్రాధాన్యం : నిమ్మల రామానాయుడు




రాష్ట్రంలో వైద్య రంగానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని పాలకొల్లు నియోజకవర్గంలో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా పాలకొల్లు ప్రభుత్వాసుపత్రిలోని ఆయుర్వేద ఆసుపత్రి అదనపు భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఆసుపత్రి ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులతో కలిసి సమీక్షంచారు. అనంతరం జిన్నూరులో ఆయుర్వేద ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సంపూర్ణ వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. వైద్య రంగానికి ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలను గణనీయంగా మెరుగుపరిచామన్నారు. ఆయుర్వేద, అల్లోపతి వైద్య సేవలు రెండింటికీ సమాన ప్రాముఖ్యం కల్పిస్తున్నామని స్పష్టం చేశారు.

అదే విధంగా పాలకొల్లు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని వెల్లడించారు. పనుల్లో నాణ్యత, పారదర్శకతకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి మాటే లేదని ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు కూడా విధ్వంసం చేశారని విమర్శించారు. కానీ కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చాక పరిస్థితులు మారాయన్నారు. అభివృద్ధి పనులకు కొత్త ఊపిరి వచ్చిందన్నారు. పెండింగ్ పనులను కూడా పరుగులెత్తించడం జరుగుతోందని తెలియజేశారు. ప్రజల సంక్షమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని ప్రకటించారు.

# 14ఏళ్ల అమ్మాయిపై అత్యాచారం.. క్లారిటీ ఇచ్చిన నా అన్వేషణ

ప్రముఖ ట్రావెల్ యూట్యూబర్ అన్వేష్ శివాజీపై చేసిన వ్యాఖ్యలతో వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. శివాజీ వ్యాఖ్యలపై స్పందిస్తూ అతడిని బూతులు తిట్టిన అన్వేష్ పై నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో చాలా మంది అన్వేష్ ను అన్ ఫాలో చేశారు. అంతే కాకుండా అన్వేష్‌కు వావివరసలు ఉండవని 14ఏళ్ల బాలికపై అత్యాచారం చేశాడని ఆరోపణలు చేశారు. అతడిపై ఫోక్సో కేసు పెట్టాలని మండిపడ్డారు. అయితే తాజాగా అన్వేష్ ఆ ఇష్యూపై స్పందించారు.

వెనెజులాలో చేసిన వీడియోపై అసత్య ప్రచారం చేశారని అన్నారు. తాను 14ఏళ్ల అమ్మాయి వ్యభిచారం చేస్తుంటే ఆమెకు భోజనం పెట్టించి, వారి తండ్రి అనారోగ్యంతో ఉంటే మందులు కొనిచ్చానని చెప్పాడు. ఆ అమ్మాయి తనకు చెల్లితో సమానం అని అన్నాడు. అంతే కాకుండా ఆ వీడియో తన వెనెజులా సిరీస్ లో ఉందని కావాలంటే వెళ్లి చూడాలని చెప్పాడు. కావాలనే తన పరువు తీశారని అన్ ఫాలో చేసినవాళ్లతోనే తన దరిద్రం పోయిందని అన్నాడు. చెల్లితో అక్రమసంబంధం అంటగట్టిన నీచులు అని మండిపడ్డాడు. అంతే కాకుండా తనకు ఇప్పటికీ 70 లక్షల మంది ఫాలోవర్స్ ఉన్నారని వాళ్లు సరిపోతారని చెప్పాడు.

# హుస్నాబాద్‌ను కరీంనగర్‌లో కలపడం తథ్యం : మంత్రి పొన్నం

ప్రజల మనోభావాలకు విరుద్ధంగా గత ప్రభుత్వం హుస్నాబాద్‌ను బలవంతంగా సిద్ధిపేట జిల్లాలో కలిపిందని, ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షల మేరకు తిరిగి కరీంనగర్ జిల్లాలో కలిపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. శనివారం హుస్నాబాద్‌లో అర్బన్ ఫారెస్ట్ పార్కుకు శంకుస్థాపన చేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ నాడు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని, హుస్నాబాద్ కరీంనగర్ జిల్లాలోనే ఉండాలన్నది ఇక్కడి ప్రజల చిరకాల కోరిక అని గుర్తు చేశారు. గతంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడి హోదాలో ఇక్కడి అంబేద్కర్ సర్కిల్‌లో ప్రజలకు ఇచ్చిన హామీని ఆయన ప్రస్తావించారు.

హుస్నాబాద్‌ను తిరిగి కరీంనగర్ జిల్లాలో కలుపుతామని నాడే ప్రకటించామని తెలిపారు. ఇప్పుడు స్థానిక శాసనసభ్యుడిగా ఆ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లానని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన లేదా సరిహద్దుల మార్పు ప్రక్రియను శాస్త్రీయ పద్ధతిలో చేపట్టినప్పుడు హుస్నాబాద్ అంశానికి ప్రాధాన్యత ఉంటుందని వివరించారు. భవిష్యత్తులో జిల్లాల మార్పులు, చేర్పులు జరిగే క్రమంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా హుస్నాబాద్‌ను కరీంనగర్ జిల్లాలో కలపడం తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం: బస్సు-కారు ఢీకొని నలుగురు మృతి

వేగంగా వెళ్తున్న కారు, బస్సు ఒకదానినొకటి ఢీకొట్టడంతో భారీ ప్రమాదం చోటు చేసుకొని నలుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ షాకింగ్ ఘటన పంజాబ్‌లోని హోషియార్‌పూర్‌లో శనివారం సంభవించింది. పంజాబ్ రోడ్‌వేస్ బస్సు, కారు ఢీకొన్న ఈ ఘటనలో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సుమారు 5 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. మృతులు కారులో అమృత్‌సర్ వైపు వెళ్తుండగా, బస్సు హోషియార్‌పూర్ నుండి బయలుదేరిన సమయంలో ఈ విషాదం చోటుచేసుకుంది. ఈ ఘటనపై ఏఎస్ఐ అనిల్ కుమార్ వివరాలు వెల్లడించారు. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో బాధితులందరూ ఘటనా స్థలంలోనే మరణించారని ఆయన తెలిపారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం సివిల్ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

# బంగ్లాదేశ్‌లో మళ్లీ కలకలం.. మరో హిందువుపై దాడి.. చికిత్స పొందుతూ మృతి

బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా సునామ్‌గంజ్ జిల్లాలో జై మహాపాత్ర (జాయ్ మహాపాత్రో) అనే యువకుడిపై దుండగులు దాడి చేయగా, తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. సునామ్‌గంజ్ జిల్లాలోని భంగడోహర్ గ్రామానికి చెందిన జై మహాపాత్రను గురువారం ఓ స్థానిక షాపునకు పిలిపించి దాడి చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన అతడిని సిల్హెట్ ఎంఏజీ ఉస్మానీ మెడికల్ కాలేజ్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు.ఈ దాడి ముందే పథకం ప్రకారం జరిగిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. దాడి అనంతరం అమీరుల్ ఇస్లాం అనే వ్యక్తి విషం ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి న్యాయం చేయాలని బాధిత కుటుంబం డిమాండ్ చేసింది.

35 రోజుల్లో 11 మంది హిందువుల హత్యలు?

బంగ్లాదేశ్‌లో గత కొన్ని వారాలుగా హిందువులపై హింస తీవ్రరూపం దాల్చుతోంది. గత 35 రోజుల్లో 11 మంది హిందువులు హత్యకు గురైనట్లు సమాచారం. రాడికల్ యాంటీ ఇండియా నేత షరీఫ్ ఒస్మాన్ హాది మరణానంతరం ఈ దాడులు మరింత పెరిగినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ఇటీవల మైమెన్సింగ్ జిల్లాలో 27 ఏళ్ల దీపు చంద్ర దాస్ కొట్టిచంపబడగా, డిసెంబరు 24న రాజ్‌బరీ జిల్లాలో అమృత్ మండల్‌ను గుంపు దాడి చేసి హతమార్చింది. ఆ తర్వాత మైమెన్సింగ్‌లో బజేంద్ర బిస్వాస్ కాల్చి చంపబడ్డాడు. షరియత్‌పూర్ జిల్లాలో ఖోకన్ దాస్‌ను తగలబెట్టి చంపగా, జనవరి 5న జెస్సోర్‌లో జర్నలిస్టు రణ ప్రతాప్ బైరాగి కాల్పుల్లో మృతి చెందాడు. మరుసటి రోజే నర్సింగ్డీ జిల్లాలో శరత్ మణి చక్రవర్తి హత్యకు గురయ్యాడు.

భారత్ ఖండన..

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. ఢిల్లీలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ మాట్లాడుతూ, 'మైనారిటీలపై పదే పదే జరుగుతున్న దాడులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఇలాంటి ఘటనలను వ్యక్తిగత వైరం లేదా రాజకీయ కారణాలుగా చూపించే ప్రయత్నాలు కూడా కలవరపెడుతున్నాయి' అని ఆయన అన్నారు. బంగ్లాదేశ్‌లో హిందువుల భద్రతపై అంతర్జాతీయంగా ఆందోళన పెరుగుతున్న వేళ, తాజా ఘటన మరోసారి కలకలం రేపుతోంది.

# జార్ఖండ్ కార్మికులు నైజర్‌లో కిడ్నాప్.. 8 నెలల తర్వాత భారత్‌కు

జార్ఖండ్‌కు చెందిన ఐదుగురు కార్మికులు పశ్చిమ ఆఫ్రికా దేశమైన నైజర్‌లోని ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్నారు. ఆ దేశంలో వారు కిడ్నాప్ అయ్యారు. అయితే 8 నెలల తర్వాత సురక్షితంగా భారత్‌కు చేరుకున్నారు. జార్ఖండ్‌లోని గిరిదిహ్ జిల్లాలోని బాగోదర్‌కు చెందిన ఫల్జిత్ మహతో, రాజు కుమార్, చంద్రిక మహతో, సంజయ్ మహతో, ఉత్తమ్ మహతో గత ఏడాది ఆఫ్రికా దేశమైన నైజర్ వెళ్లారు. ట్రాన్స్‌మిషన్ లైన్లు వేసే ఒక ప్రైవేట్ కంపెనీలో వారు పని చేస్తున్నారు. కాగా, 2025 ఏప్రిల్ 27న జార్ఖండ్‌కు చెందిన ఈ ఐదుగురు కార్మికులు నైజర్‌లో కిడ్నాప్ అయ్యారు. ఈ సమాచారం తెలుసుకున్న వారి కుటుంబాలు ప్రభుత్వ సహాయాన్ని కోరాయి. సీఎం హేమంత్ సోరెన్ ఆదేశాల మేరకు రాష్ట్ర వలస కార్మికుల నియంత్రణ అధికారులు నైజర్‌లోని ప్రైవేట్ కంపెనీని సంప్రదించారు. నైజర్‌లోని భారత రాయబార కార్యాలయం, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయంతో కిడ్నాపర్ల చెర నుంచి వారిని విడిపించారు. మరోవైపు సుమారు 8 నెలల తర్వాత నైజర్‌లో కిడ్నాపైన జార్ఖండ్ కార్మికులు జనవరి 9న విమానంలో ముంబై చేరుకున్నారు. ఆరోగ్య పరీక్షలు, అవసరమైన ప్రభుత్వ, చట్టపరమైన లాంఛనాల తర్వాత జనవరి 14న జార్ఖండ్‌లోని వారి సొంతూరు చేరుకుంటారని ఆ రాష్ట్ర వలస కార్మికుల నియంత్రణ అధికారి తెలిపారు.

# భాగ్యరధి డిగ్రీ కళాశాలలో ఘనంగా సంక్రాంతి వేడుకలు




ఇది కద నిజం: భాగ్యరధి డిగ్రీ కళాశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని విద్యార్థుల్లో భారతీయ సంప్రదాయాలు, సంస్కృతి పట్ల అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థినీల కోసం రంగోలి పోటీలు, మెహందీ పోటీలు నిర్వహించగా, విద్యార్థుల కోసం సంప్రదాయ వస్త్రధారణ కార్యక్రమం మరియు కళాశాల టెర్రస్‌పై గాలిపటాల ఎగురవేత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. రంగోలి పోటీల్లో రంగుల సమ్మేళనంతో ఆకట్టుకునే డిజైన్లు రూపొందించగా, మెహందీ పోటీల్లో సృజనాత్మకతను చాటుకున్నారు. సంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థులు భారతీయ సంప్రదాయ వైభవాన్ని ప్రతిబింబించారు. గాలిపటాల ఎగురవేత కార్యక్రమం విద్యార్థుల్లో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపింది.

ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్ , ప్రిన్సిపాల్ నవీన్ రాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. సంక్రాంతి పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరించి, విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ వేడుకల్లో కళాశాల అధ్యాపకులు మరియు బోధనేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరగా పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# సోమనాథ్ స్వాభిమాన పర్వ్ 2026

## - శివాలయాల్లో ఓంకార జపం చేయాలి: కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పిలుపు



ఇది కద నిజం, పంజాగుట్ట: కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నేడు హైదరాబాద్ పంజాగుట్టలోని దుర్గ భవాని దేవాలయంలో శివాభిషేకం చేసి, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి. సుభాష్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ, 1026లో మహమ్మద్ గజినీ సోమనాథ్ మహాదేవాలయంపై దాడి చేసినప్పటికీ, భారతీయ ధర్మం, సంస్కృతి, ఆధ్యాత్మిక విశ్వాసాలు ఎప్పుడూ చెక్కుచెదరకుండా నిలిచాయని తెలిపారు. వెయ్యేళ్ల తర్వాత కూడా సోమనాథ్ ఆలయం భారతీయ నాగరికతకు శాశ్వత ప్రతీకగా నిలుస్తోందని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి దృఢ సంకల్పంతో సోమనాథ్ ఆలయం పునర్నిర్మాణం చేయబడిందని, 1951లో అప్పటి రాష్ట్రపతి డా. బాబూ రాజేంద్ర ప్రసాద్ సమక్షంలో భక్తుల దర్శనార్థం ఆలయాన్ని తెరిచినట్లు గుర్తు చేశారు. 2026 నాటికి ఆలయ పునర్నిర్మాణానికి 75 సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో (అమృతోత్సవం) ఈ 'సోమనాథ్ స్వాభిమాన పర్వ్'కు విశేష చారిత్రాత్మక ప్రాధాన్యం ఏర్పడిందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జనవరి 10, 11 తేదీలలో గుజరాత్‌లోని సోమనాథ్ క్షేత్రంలో "సహస్ర సంకల్ప యాత్ర" ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 108 అశ్వాల ప్రదర్శన, ఓంకార మంత్రోచ్చారణ, ఆలయ దర్శనం, బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ మహా చారిత్రాత్మక సందర్భంలో ప్రజలందరూ శివాలయాల్లో ఓంకార జపం చేయాలని, ప్రత్యేక పూజల్లో పాల్గొని ధర్మ-సంస్కృతి పరిరక్షణలో చైతన్యంగా భాగస్వాములు కావాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు. ఇది మన ధర్మం, సంస్కృతి, భారతీయ ఆత్మగౌరవాన్ని స్మరించుకునే గొప్ప అవకాశం అని ఆయన పేర్కొన్నారు.

# భగవద్గీత జీవన మార్గదర్శి

## భాగ్యరధి కళాశాల సెమినార్‌లో పిబికె ఆమోల్ భాయ్




ఇది కద నిజం,చింతల్, జనవరి 10: నేటి యాంత్రిక జీవనంలో మానసిక ప్రశాంతతకు, ఆత్మసాక్షత్కారానికి భగవద్గీత ఒక అద్భుతమైన మార్గదర్శిని అని ప్రముఖ ఆధ్యాత్మిక వక్త పిబికే ఆమోల్ భాయ్ పేర్కొన్నారు. శనివారం చింతల్‌లోని భాగ్యరధి డిగ్రీ కళాశాలలో ఆధ్యాత్మిక విశ్వవిద్యాలయ ఆధ్వర్యంలో "భగవద్గీత: విజ్ఞానం మరియు ఆత్మసాక్షత్కారం" అనే అంశంపై ఒక ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రధాన వక్త ఆమోల్ భాయ్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. శరీరం, ఆత్మ వేరని, ఈ రెండింటి కలయికే జీవాత్మ అని వివరించారు. మనస్సు, బుద్ధి మరియు సంస్కారాల సమ్మేళనమే ఆత్మ అని పేర్కొంటూ, 'ఆధ్యాత్మికం' అంటే ఆత్మ లోపల ఏముందో తెలుసుకోవడమని (అధి + ఆత్మిక్) విశ్లేషించారు. ప్రస్తుత కాలంలో అత్యధిక మానవ జనాభా మానసిక ఒత్తిడికి గురవుతోందని, ఆత్మ స్పృహను కోల్పోవడమే దీనికి ప్రధాన కారణమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మనల్ని మనం ఆత్మగా పరిగణించుకున్నప్పుడే నిజమైన శక్తివంతులం అవుతామని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు

జీవితంలో మానసిక సమతుల్యత సాధించడానికి రాజయోగ సాధన ఎంతో అవసరమని, దీని ద్వారా మనస్సు, వాక్కు మరియు చర్యలు పవిత్రమవుతాయని ఆమోల్ భాయ్ జీ వివరించారు. గీతలోని వైజ్ఞానిక అంశాలను, జీవన వ్యవస్థాపనను ఆచరణాత్మక ఉదాహరణలతో ఆయన వివరించిన తీరు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థుల నైతిక మరియు ఆధ్యాత్మిక అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని కళాశాల ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ఈ సెమినార్‌లో కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, వక్త చెప్పిన విషయాలను ఎంతో ఆసక్తితో విన్నారు. ఈ కార్యక్రమం తమకు జ్ఞానవర్ధకంగా, ఎంతో ప్రేరణాత్మకంగా ఉందని, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి ఇది ఒక సార్థక ప్రయత్నమని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

# సికింద్రాబాద్ అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ అవసరం

## - సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



ఇది కద నిజం: సికింద్రాబాద్ నియోజకవర్గానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ (ఆదివారం) 11-01-2026 ఉదయం 10 గంటలకు బాలం రాయి "లి ప్యాలెసులో నిరసన సభ నిర్వహించనున్నట్లు సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ తెలిపారు. ఈ నిరసన సభకు సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, అన్ని మున్సిపల్ డివిజన్ల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ ప్రాంతం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపాలంటే ప్రత్యేక కార్పొరేషన్ అవసరమని, ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే ఈ నిరసన సభ ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. సికింద్రాబాద్ అభివృద్ధి, పరిపాలన సౌలభ్యం, ప్రజలకు మెరుగైన సేవల అందుబాటు కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు అత్యవసరమని ఈ సభ ద్వారా గళం విప్పనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు అందరూ ఏకతాటిపై నిలిచి నిరసన సభను విజయవంతం చేయాలని తీగుల్ల పద్మారావు గౌడ్ కోరారు.

# ఎర్రబోడలో మిన్నంటిన 'అయ్యప్ప' నామస్మరణ

## శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



ఇది కద నిజం,అత్తాపూర్: రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఎర్రబోడ గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. స్థానిక సప్తగిరి వేంకటేశ్వర స్వామి దేవాలయంలో 41 రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో మండల దీక్షను పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములు శనివారం శబరిమల యాత్రకు పయనమయ్యారు. నాయిని వెంకటేష్ గురుస్వామి ఆధ్వర్యంలో మాలధారణ చేసి, మండల కాలమంతా కఠిన నియమ నిబంధనలను పాటించిన స్వాములు, శరణుఘోషల మధ్య యాత్రను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఉప్పర్‌పల్లి అయ్యప్ప స్వామి దేవాలయ అర్చకులు తీర్థం పంతులు హస్తకమలాల మీదుగా స్వాములకు ఇరుముడి కట్టే కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది. రవి చారి, కిరణ్ చారి, గణేష్ స్వామి, నవీన్, విజయ్, భరత్, శివ, మోహన్, సురేష్ స్వాములు ఇరుముడులు కట్టుకుని మణికంఠుని దర్శనానికి బయలుదేరారు. 'స్వామియే శరణం అయ్యప్ప' అంటూ స్వాములు చేసిన శరణుఘోషతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఇరుముడి కార్యక్రమం అనంతరం భక్తులకు భారీగా అన్నప్రసాద వితరణ చేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ప్రముఖులు బొక్క అనంతరెడ్డి, సాయి యాదవ్ తో పాటు స్థానిక గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాములకు వీడ్కోలు పలికారు.

# అంబర్‌పేట్ గ్రౌండ్‌లో ఘనంగా 19వ రాజీవ్ గాంధీ అండర్-19 లీగ్ టీ -20 క్రికెట్ ఛాంపియన్‌షిప్

ఇది కద నిజం, హైదరాబాద్, అంబర్‌పేట్:అంబర్‌పేట్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న 19వ రాజీవ్ గాంధీ అండర్-19 లీగ్ టీ -20 క్రికెట్ ఛాంపియన్‌షిప్ పోటీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు ముఖ్య అతిథులుగా విచ్చేసి, పోటీల్లో విజయం సాధించిన జట్లకు కప్స్ మరియు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , మంత్రి వాకిటి శ్రీహరి , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , స్పోర్ట్స్ అథరిటీ చైర్మన్ శివసేన రెడ్డి , మాజీ రాజ్యసభ సభ్యులు వి. హన్మంత్ రావు, ప్రభుత్వ సలహాదారులు కేశవ్ రావు , హార్కర వేణుగోపాల్ రావు , మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ , ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ , ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షులు మోత రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు యువతలో క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి టోర్నమెంట్లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ముఖ్యంగా అండర్-19 స్థాయిలో క్రీడాకారులకు అవకాశాలు కల్పించడం ద్వారా భవిష్యత్తులో రాష్ట్రం, దేశ స్థాయిలో మెరుగైన క్రీడాకారులు ఎదుగుతారని పేర్కొన్నారు. ప్రభుత్వం మరియు స్పోర్ట్స్ అథరిటీ క్రీడలకు ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు.




# NTV యాజమాన్యం బహిరంగంగా క్షమాపణ చెప్పాలి..!!

ఇది కద నిజం: ఇటీవల ఎన్‌టీవీ ప్రసారం చేసిన కార్యక్రమంలో మహిళా ఐఏఎస్ అధికారులపై ఆధారాలు లేని, దురుద్దేశపూరిత ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండించిన తెలంగాణ ఐఏఎస్ అధికారుల సంఘం ఐఏఎస్ అధికారి గౌరవం, ప్రతిష్టను ఉల్లంఘించేలా కథనం ప్రచురించడం సరికాదని లేఖ విడుదల ఇటువంటి అనైతిక జర్నలిజం సివిల్ సర్వీసుల విశ్వసనీయతను దెబ్బతీస్తుందని హెచ్చరిక ప్రచురించిన కథనాన్ని వెంటనే ఉపసంహరించి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్

అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని NTV యాజమాన్యాన్ని హెచ్చరించిన ఐఏఎస్ అధికారుల సంఘం

# పోటీల విజయవంతంలో క్రీడా సంఘాల సహకారం ముఖ్యం

## ● సీఎం కప్ 2025 లో క్రీడా సంఘాల భాగస్వామ్యం
## ● రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



ఇది కద నిజం, హైదరాబాద్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న రెండవ విడత సీఎం కప్ 2025 విజయవంతంలో క్రీడా సంఘాల సహకారం,సమన్వయం ఎంతో ముఖ్యమని తెలంగాణ రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.

తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ తెలంగాణ స్పోర్ట్స్ అథరిటీ ఆధ్వర్యంలో ఈరోజు హైదరాబాదులో జరిగిన ఒలంపిక్ అసోసియేషన్ మరియు క్రీడా సంఘాల సమన్వయ సమావేశం లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ, మండల అసెంబ్లీ నియోజకవర్గం జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలో 44 క్రీడాంశాల్లో 5అంచల్లో జరుగుతున్న క్రీడా పోటీలు విజయవంతం కావాలంటే క్రీడా సంఘాల భాగస్వామ్యం తప్పనిసరి అని అన్నారు.

దాదాపు దశాబ్ద కాలం పాటు నిర్లక్ష్యానికి గురైన క్రీడారంగం సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రెండేళ్లలోనే రెట్టింపు అభివృద్ధి వైపు కొనసాగుతుందని అన్నారు.


వివిధ క్రీడా సంఘాలు వివిధ జిల్లా సంఘాలునిర్వహించే క్రీడా కార్యక్రమాలలో పాల్గొనడానికి రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.

స్పోర్ట్స్ అథరిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ,గత సంవత్సరం నిర్వహించిన సీఎం కప్ 2024 విజయవంతంలో క్రీడా సంఘాల సహకారం ఎంతో ఉందని అదే క్రీడా స్ఫూర్తితో క్రీడా సంఘాలు తమ సొంత కార్యక్రమంలా భావించి సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు మరియు తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఏపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, సీఎం కప్ 2025 నిర్వహణలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ సభ్యులు క్రియాశీలకంగా పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రంలో వివిధ క్రీడా సంఘాలు ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రిగారి సమక్షంలో ఇంకో ప్రత్యేక సమావేశాన్ని త్వరలో నిర్వహిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథరిటీ మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవి ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎస్ వేణుగోపాల చారి,కార్యదర్శి మల్లారెడ్డి కోశాధికారి సతీష్ గౌడ్

వివిధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మరియు స్పోర్ట్స్ అథరిటీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# ఏపీలో జన గణన కసరత్తు ప్రారంభం.. అడ్డుకుంటే జైలుకే..!




ఏపీ న్యూస్, 10 జనవరి (ఇది కద నిజం): దేశవ్యాప్తంగా జనగణనకు సిద్ధమవుతోంది ప్రభుత్వం.. తొలిసారిగా డిజిటల్ విధానంలో జనగణన జరగబోతోంది.. తొలి విడతలో భాగంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో.. ఏప్రిల్ 1వ తేదీ నుంచి సెప్టెంబర్ 30వ వరకు ఇళ్ల వివరాలను సేకరించబోతున్నారు.. తొలిదశలో హౌస్ లిస్టింగ్, గణన ఈ ఏడాది ఏప్రిల్–సెప్టెంబర్ మధ్య జరగనుండగా.. రెండో దశలో జనాభా లెక్కల సేకరణ వచ్చే ఏడాది అంటే.. 2027 ఫిబ్రవరి– మార్చి వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.. ఇక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జనగణన కసరత్తు అధికారికంగా ప్రారంభమైంది. ఈ మేరకు జనగణన అధికారుల నియామకానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జనగణనను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా, సబ్‌డివిజనల్, సబ్‌డిస్ట్రిక్ట్ స్థాయిల్లో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది.

అలాగే పట్టణాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల వారీగా కూడా జనగణన కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా జనగణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడమే లక్ష్యంగా ఈ ఏర్పాట్లు చేపట్టినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. జనగణన అధికారుల విధులను అడ్డుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించింది. జనగణన విధుల్లో అంతరాయం కలిగిస్తే జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా విధించేలా ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొంది. ప్రజలు జనగణనకు పూర్తి సహకారం అందించాలని, సరైన సమాచారం అందించడం ద్వారా రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. జనగణన ద్వారా లభించే డేటా భవిష్యత్తు విధానాల రూపకల్పనకు కీలకంగా ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని స్థాయిల్లో సమన్వయంతో జనగణన కసరత్తు చేపట్టాలని, ఎలాంటి లోపాలు లేకుండా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది.

# మూలమర్రి తండ లో చీరలు పంపిణీ సర్పంచ్ జానకి రాములు నాయక్



ఇది కద నిజం మహబూబాబాద్ జిల్లా: మరిపెడ మండల కేంద్రం లోని ఉమ్మడి తనంచెర్ల గ్రామ పంచాయతీ ములమర్రి తండా పరిధిలో చీరల పంపిణీలో స్థానిక గ్రామ సర్పంచ్ భూక్య జానకి రాములు నాయక్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమం చేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండ లోని 20 మహిళ సంఘం సభ్యులకు 221 చీరలు పంపిణీ చెయ్యడం జరిగినది అన్నారు,ఆడబిడ్డలకు ప్రభుత్వం తరపున సారీ పెట్టి గౌరవించాలని ఉద్దేశంతో కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు, స్వయం సహాయక సంఘాల మహిళలతో పాటు తెల్ల రేషన్ కార్డు ఉన్న 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు చీర ఇస్తున్నామని తెలియజేశారు.

అందులో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్,10 లక్షల ఆరోగ్య శ్రీ, 500 లకే సిలిండర్, 2 లక్షల రుణమాఫీ, 500 బోనాస్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో తేజావత్ నెహ్రూ నాయక్,భూక్యా వెంకన్న నాయక్,వంకుడోతూ రవి,భరత్ నాయక్,సీత్యా,భూక్యా వీరన్న, ఉప సర్పంచ్ కిషన్ నాయక్,వార్డు సభ్యులు హరి సింగ్,అరుణ,సోమాని,నీలమ్మ, సోమ్లి,సునీత,గ్రామ కార్యదర్శి ప్రణయ్, సిసి చందు,సిఏ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# భరణిపాడు లో వైద్యశిబిరం“పాల్గొన్న సర్పంచ్

## “జ్వరాలు లేని గ్రామంగా తీర్చిదిద్దే దానికి కృషి చేయాలని పిలుపు“



సత్తుపల్లి,ఆర్ సి,జనవరి10(ఇది కద నిజం ):ఖమ్మంజిల్లా సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలంలోని భరణిపాడు గ్రామంలో గల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం ప్రభుత్వ ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ద్వితీయ శ్రేణి ఏఎన్ఎం జ్యోతి,ఆశా వర్కర్ లలిత కుమారి లు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ పర్సా ప్రసాద్ రావు పాల్గొని మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువగా ప్రభుత్వ వైద్యాన్ని తీసుకెళ్లాలని,జ్వరాలు లేని గ్రామంగా తీర్చిదిద్దే దానికి కృషి చేయాలని,పారిశుధ్యం,వ్యక్తిగత శుభ్రతపై ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.మొత్తంగా ఈ శిబిరంలో గ్రామానికి చెందిన ప్రజలు 70 మంది వైద్య పరీక్షలు,బీపీ,షుగర్ తనిఖీలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో: వైస్ ప్రెసిడెంట్ సిశీగపోగు లక్ష్మీ లక్ష్మీనారాయణ,గ్రామ పెద్దలు మాజీ సహకార సంఘం అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు (నాని),బొంతు మోహన్ రావు,బాలా రాంబాబు,మందపాటి సీతారెడ్డి,మేడా వెంకటేశ్వరరావు,కూరపాటి చెన్నారావు,మల్లెపూల ఆంజనేయులు,చుక్కా కృష్ణ,మందపాటి సత్యనారాయణరెడ్డి,అమెరికా రెడ్డి,దొడ్డా సత్యావతి,దొడ్డా మల్లారెడ్డి,నారోజు సత్యవతి, పర్స వెంకన్న,తిరుపతమ్మ, మునియ్యా,మందపాటి నిర్మల,మల్లెపూల జగన్నాథరావు,బాలా సూరిబాబు,గ్రామ పంచాయతీ కార్యదర్శి అజ్మీరా రాజు పాల్గొన్నారు.

# మతాల మధ్య చిచ్చుపెట్టాలని చూసే శక్తులతో జాగ్రత్త.. పవన్ కీలక సూచనలు



ఏపీ న్యూస్, 10 జనవరి (ఇది కద నిజం): మతాల మధ్య చిచ్చు పెట్టే శక్తులతో అప్రమత్తంగా ఉండాలి అంటూ కీలక సూచనలు చేశారు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. కాకినాడలోని ఎస్పీ కార్యాలయంలో పోలీస్ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన ఆయన.. మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూసే శక్తుల పట్ల పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని పవన్ స్పష్టం చేశారు. లా అండ్ ఆర్డర్ నిర్వహణ పకడ్బందీగా ఉండాలని, నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు.

మతాల పేరుతో ప్రజల మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నించే శక్తులను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు పవన్ కల్యాణ్. ఉల్లంఘనలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా చట్టప్రకారం కఠినంగా వ్యవహరించాలని పవన్ అధికారులకు స్పష్టం చేశారు. ప్రజల భద్రతే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత అని, శాంతియుత వాతావరణం కొనసాగాలంటే పోలీస్ శాఖ కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా శాంతి భద్రతలను కాపాడటంలో పోలీస్ యంత్రాంగం నిబద్ధతతో పనిచేయాలని కోరారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..


# మొదటి వార్డులో శానిటేషన్ పనులు



ఇది కద నిజం మహబూబాబాద్ జిల్లా: మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని రాంపురం గ్రామపంచాయతీ పరిధి మొదటి వార్డులో స్థానిక సర్పంచ్ పెండ్లి శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో శానిటేషన్ పనులు జి,పి సిబ్బంది ద్వారా సజావుగా సాగుతున్నాయి,పరిసరాల పరిశుభ్రతను దృష్టిలో ఉంచుకొని, మంచినీళ్ల బావి నుండి గడి మైసమ్మ బజార్లో సైడ్ కాలువల ద్వారా మురికి నీరు అంతరాయం లేకుండా సాగేందుకు అడ్డంకులను తొలగింప చేశారు. ఆవాస, నివాస ప్రాంతాలలో పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించి, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో జిపి సిబ్బంది వెంకటయ్య,వెంకన్న,బందు వీరన్న పాల్గొన్నారు.

# నూతన రేషన్ దుకాణాల కొరకు దరఖాస్తులు చేసుకోండి:తహశీల్దార్ మాణిక్ రావు“



సత్తుపల్లి,ఆర్ సి,జనవరి09(ఇది కద నిజం ): సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలశీలో నూతన రేషన్ దుకాణాల కొరకు దరఖాస్తులను సబ్ కలక్టర్ అజయ్ యాదవ్ కోరారు.రామన్నపాలెం గ్రామంలో (2230018) బీసీ కు చెందిన మహిళ లేక పురుషులు,భరణిపాడు గ్రామంలో (2230010) కి ఎస్సీ రిజర్వేషన్ లో పురుషుడు లేక మహిళకు,కందుకూరు 04 వ దుకాణం(2230030) కు ఎస్సీ రిజర్వేషన్ కు చెందిన మహిళలకు అవకాశం కలదని దరఖాస్తులు చేసుకోవాలని కల్లూరు సబ్ కలక్టర్ వారి ఉత్తర్వులు 40/2026,తేదీ 08/01/2026 ప్రకారం తహశీల్దార్ మాణిక్ రావు ప్రజలను మీడియా ద్వారా కోరారు.దరఖాస్తులు స్వీకరణ శుక్రవారం నుండి ఈ నెల 20 వ తేదీ వరకు గలదని తెలిపారు.అట్టి దరఖాస్తులను ప్రభుత్వం ప్రకటించిన సెలవు దినాలు మినహా కార్యాలయ పని వేళలో కల్లూరు సబ్ కలక్టర్ కార్యాలయంలో నేరుగా సమర్పించాలని తెలిపారు.కనీస విద్యార్హత 10 వ తరగతి ఉత్తీర్ణత అవసరమని తెలిపారు.

# మూలపల్లిలో చిరుత సంచారం.. భయం గుప్పిట్లో జనం



ఏపీ న్యూస్, 10 జనవరి (ఇది కద నిజం): కడప జిల్లా మూలపల్లి లో చిరుత సంచారం కలకలం రేగింది. దీంతో స్థానికుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. స్థానిక అటవీ ప్రాంతం నుంచి గ్రామం వైపు వచ్చినట్లు ఆందోళన చెందుతున్నారు. ఈ మేరకు అటవీశాఖ సిబ్బందికి సమాచారం అందించారు. స్పాట్ చేరుకుని చిరుత కోసం అధికారులు గాలిస్తున్నారు. చిరుతను గుర్తించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. త్వరగా బంధించేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. అప్పటి వరకూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైతులు పొలాలకు వెళ్లే సమయంలో మరింత అప్రమత్తత అవసరమని చెప్పారు. రాత్రి వేళలో ఒంటరిగా బయటకు రావొద్దని సూచించారు.

# మా ప్రాజెక్టుకు ఆర్థిక సాయం చేయండి: నిర్మలా సీతారామన్‌ను కోరిన పయ్యావుల



ఏపీ న్యూస్, 10 జనవరి (ఇది కద నిజం): పోలవరం–నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టుకు ఆర్థిక సాయం చేయాలని కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ ను రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్ కోరారు. ఢిల్లీలో ఆమెతో భేటీ అయిన ఆయన రాష్ట్రానికి రావాల్సిన నిధులను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కొన్ని ప్రతిపాదనలు సైతం ఆమెకు వివరించారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌ కు అత్యధిక స్థాయిలో రెవెన్యూ గ్రాంట్లు విడుదల చేయాలని రిక్వెస్ట్ చేశారు. సాస్కీ, పూర్వోదయ పథకాల కిందనూ నిధులు ఇవ్వాలని కోరారు. విశాఖను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు రూ.5 వేల కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాజధాని నిర్మాణం, నదులు అనుసంధానంతో పాటు రాయలసీమ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌ను మంత్రి పయ్యావుల కేశవ్ కోరారు.